PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 56 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- మంగళవారం 25 ఫిబ్రవరి 2025

మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి ఆహ్వానించిన రాకేష్ రెడ్డి




5లో

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



3లో



- ☛తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి
- ☛కెసిఆర్ అప్పులకుప్ప చేసి వెల్లారు
- ☛కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ☛కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
- ☛ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
- ☛బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
- ☛ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**కరీంనగర్/నిజామాబాద్,24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ వివరాలు 2లో

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ




**భోపాల్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే వివరాలు 2లో

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




## కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- ☛మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగేషన్ డిఇ దంపతులు
- ☛ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

☛ఒక పక్క ప్రమాదం జరిగితే...



**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిర మ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మంది ని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి వివరాలు 2లో



## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరు రాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** కృష్ణా నదీ యాజ మాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు. వివరాలు 2లో

## మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

# ఒక వైపు ర్యాట్ హోల్ టీమ్.... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

☛జోరుగా రెస్క్యూ ఆపరేషన్

**దోమల పెంట,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్ ఎల్ బి సీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి.వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో



ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

- మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక





## ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

☛క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా ఏర్పాటు చేయనున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఫైనాన్స్, ట్రేడ్, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ–క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరాలు 2లో

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# ఒక వైపు ర్యాట్ హెూల్ టీమ్... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హెూల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు.కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు.


# ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ గురించి ప్రత్యేకంగా వివరించామన్నారు.జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారన్నారు. స్కిల్ యూని వర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై బృంద సభ్యులు ఆసక్తి వ్యక్తం చేశారన్నారు. క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సీఈవో జస్టిన్ మెక్ గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) హిల్లరీ మెక్ గెచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) కన్సల్ ఆండ్రయా కాలిస్టర్, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల, మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రార ంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదిం చారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశా లు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్‌స్టాల్‌మెంట్ మహిళా లబ్దిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.



# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఈగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15–20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.



# కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగిషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



**వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** మహాకుంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్‌ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

# మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని ఆ ఉత్తర్వులను కొట్టివేయాలని కేసీఆర్, హరీశ్? రావు తరఫు న్యాయవాది కోరారు. ఈ మేరకు హైకోర్టు తీర్పును చదివి వినిపించారు. రాజలింగమూర్తి ఫిర్యాదును భూపాలపల్లి లోయర్ కోర్టు కొట్టివేయగా ఫిర్యాదుదారు జిల్లా కోర్టును ఆశ్రయించారని ఈ పిటిషన్‌పై తీర్పును పున పరిశీలించాలని జిల్లా కోర్టు కింది కోర్టును ఆదేశించి ఉండాల్సిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీను బాబుపై ప్రత్యేక పూజలు..!!



**కాళేశ్వరం,ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):**లేతకారి రమ్య రాజబాబు మండల అధ్యక్షులు ఎస్సి సెల్ ఆధ్వర్యంలో..!!శ్రీపాద ట్రస్ట్ చెర్మన్ ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి సోదరుడు యువనేత మనందరి ప్రియతమా నాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబు గారి జన్మదిన సందర్బంగా కాళేశ్వర ముక్తిశ్వరా సన్నిధిలో,శ్రీను బాబు గారి పై ప్రత్యేక పూజలు చేపియడం జరిగింది..!!ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ,చేకూర్తి శంకరయ్య,ప్రచార కమిటీ అధ్యక్షులు షేకిల్, యూత్ అధ్యక్షులు నిట్టూరి నగేష్, యూత్ నాయకులు తునురి సంతోష్ పాల్గొన్నారు

## ముగిసిన ఉమ్మడి జిల్లాల కబడ్డీ పోటీలు



**బయ్యారం, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలంలో ఉమ్మడి మూడు జిల్లాల కబడ్డీ పోటీలతో బయ్యారంలో సందడి వాతావరణం నెలకొంది.ఉమ్మడి జిల్లాల నుంచి కబడ్డీ క్రీడాకారులు బయ్యారం మండల కేంద్రానికి రావడంతో గ్రామంలో క్రీడా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ పోటీలలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి ఖమ్మం జిల్లాకు చెందిన పుటాన్ తండా 20 వేలు ట్రోఫీ.రెండవ బహుమతి గట్ల నరసింగాపూర్ కత్తి రమేష్, విక్రమ్ గౌడ్ వారి నాన్న ఐలయ్య జ్ఞాపకార్థం 15 వేలు ట్రోఫీ అందించారు,మూడవ బహుమతి బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ టీమ్ చేరుకుపల్లి నర్సయ్య నాగమణి దంపతులు,జినక గౌతమ్ జ్ఞాపకార్థం 10 వేలు ట్రోఫీ అందించారు.నాలుగవ బహుమతి ఉప్పలచలక టీమ్,ఎర్రిపోతుల మధుకర్ రాజు ఎర్రిపోతుల దిలీప్ నరేష్ జ్ఞాపకార్థం 8 వేలు ట్రోఫీ అందించారు.ఐదవ బహుమతి గురిమెళ్ళ,చందు భూషయ్య వారి భార్య సమ్మక్క జ్ఞాపకార్థం 6 వేలు ట్రోఫీ అందించారు.ఆరవ బహుమతి మంగోలిగూడెం 4 వేల ట్రోఫీ ని అజ్మీరా సునీల్,కోటి బ్రదర్స్ అందించారు .ఈ కార్యక్రమంలో పీడీ చమ్లా నాయక్,కబడ్డీ మండల అధ్యక్షులు విరబోయిన సంపత్, కబడ్డీ జిల్లా అధ్యక్షులు మద్ది వెంకట రెడ్డి, జిల్లా సెక్రటరీ చందా వీరన్న, జిల్లా జాయింట్ సెక్రటరీ అనిల్ యాదవ్, నవీన్ గౌడ్, విష్ణు, కార్తీక్, సంపత్,యాకయ్య, ఖాసీం,బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మేము సైతం పుస్తకవిష్కరణ

- ముఖ్య అతిథి ప్రొఫెసర్ డాక్టర్ కశిం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 24,(పిసి డబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 25 2 2025 సాయంత్రం ఐదు గంటలకు సౌత్ కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో 25 మంది రచయితలు 35 వ్యాసాలతో మేము సైతం వ్యాస సంకలనం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. దీనిలో ప్రముఖ రచయితల నుండి సామాన్యుల వరకు రాయడం జరిగింది. ఈ కార్యక్రనికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి అధ్యక్షత వహించగా ప్రముఖ విజ్ఞాన వేత్త ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి కాసిం పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు ఆనందాచారి, ప్రముఖ సామాజిక ఉద్యమ నేత శ్రీ రాములు, మోదుగు పూలు ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తారు. రచయిత్రి పద్మావతి పుస్తక పరిచయం చేస్తారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నేత స్వర్గీయ కేకే ప్రసాద్ బాబు అనుబంధంతో కూడిన వ్యాసాలు, మేము సైతం వ్యాస సంకలనం పుస్తకంలో అనుబంధంగా రూపొందించడం జరిగింది. ప్రముఖుల సందేశాలు, పుస్తకావిష్కరణ సందర్భంగా మీ ముందు ఉంచబడుతుంది కాబట్టి అందరూ హాజరు కావలసిందిగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆహ్వానం పలుకుతున్నది.

## పటాన్‌చెరులో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల సన్నాహక సమావేశం

- పట్టభద్రుల హక్కుల కోసం డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం : మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు రామచంద్రాపురం సితార గ్రాండ్ హోటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వమే సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందించేందుకు డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరం. ప్రతి పట్టభద్రుడు ఈ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుని, కాంగ్రెస్ అభ్యర్థిని విజయపథంలో నిలపాలని కోరారు.

## బిటి రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని సిపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసి ఆందోళన

- నిధులు మంజూరు కాకపోతే రోడ్డు ఎందుకు తొలిచారు?
- పనుల జాప్యం వల్ల జనం ఇబ్బందులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల యాక్సిడెంట్స్





**బయ్యారం, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** చొక్లాతండ నుండి బయ్యారం మండల కేంద్రం వరకు బీటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు.చోక్లా తండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి, బీటీ రోడ్డు మంజూరై, పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నా, నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు చేసి గతంలో ఉన్న బీటి రోడ్డును తొలగించారని ఆరోపిస్తున్నారు.రోడ్డుపై ఉన్న బీటీని తొలగించినందున రోడ్డుపై దొడ్డు కంకర ఉండడం వలన ప్రజలు, వాహన దారులు బయ్యారం మండల కేంద్రానికి, మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం అనేక పనుల మీద వెళ్తున్న సందర్భంలో రోడ్డు ప్రమాదాలను కొని తెచ్చుకోవడం అవుతుందని మండి పడుతున్నారు.ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనుల జాప్యం చేయడం వలన జరిగే ప్రమాదాలకు ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.**రోడ్డు పనులపై గుత్తేదారు రాజకీయ కక్షేనా..?..** 2023 అక్టోబర్ నవంబర్ మాసంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చోక్లా తండ నుంచి బయ్యారం బస్టాండ్ సెంటర్ వరకు బిటి రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని అప్పటి మంత్రి అనుకూల వర్గ కాంట్రాక్టర్ రోడ్డు పనులు దక్కించుకొని ఎన్నికల ముందు హడావుడిగా మాజి గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ శంకుస్థాపనలు చేశారు.రోడ్డు పనులు ప్రారంబించిన గుత్తే దారు బిఆర్ ఎస్ పార్టీ కి అనుకూలంగా ఉండటంతో పనులు ప్రారంభించి నెలల తరబడి అవుతున్నా.. చేసిన పనులకు బిల్లులు రాక పోవడంతో పనులు నత్త నడకన చేస్తున్నట్లు సమాచారం. దీనితో మండలంలో బిల్లులు రాకుంటే మంచిగా ఉన్న బీటిని తొలగించి పనులు ఎందుకు చేయవలసి వచ్చిందని, ఆ రోడ్డు పై ప్రయాణిస్తున్న వాహన దారులు కాంట్రాక్టర్ పై మండి పడుతున్నారు. రోడ్డు పనుల్లో కాంగ్రెస్ సర్కార్ పై రాజకీయ కక్షే నా అని , పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఆర్ అండ్ బి ఈ ఈ భీమా నాయక్ ను రోడ్డు పనులపై ఫోన్ లో వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసిన తరువాత బిల్లు లు ఇస్తారని, గుత్తేదారుడు పనులకు క్రషర్ మిషన్ ల వారు స్ట్రైక్ లో ఉండటంతో పనుల జాప్యం అవుతుందని, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా వాటర్ క్యూ రింగ్ చేసి, కంకర లేవకుండా రోలింగ్ మిషన్ తో సరి చేస్తామని అన్నారు.

## "మహాశివరాత్రి పురస్కరించుకొని " కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యదికారులతో సన్నాహక సమావేశం"





**మహబూబాబాద్, ఫిబ్రవరి.24(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా వైద్య పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాదికారులతో, సిబ్బందితో ప్రోగ్రాం అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నాలుగు ప్రదేశాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి కురివి వీరభద్ర స్వామి ఆలయము ఎగ్జిట్ గేటు వద్ద ప్రధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ అంతేకాకుండా కళ్యాణ మండపము ఉపకేంద్రము, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా ప్రతీ ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక టీం రాత్రి 8 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇంకొక టీం రెండు విడతలుగా 64 మంది సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగిందని వీటి పర్యవేక్షణకై ప్రోగ్రాం అధికారులను క్యాంప్ ఇంచార్జ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరాజిత, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ ఓ శ్రీహరి, ఎం పి హెచ్ ఈ ఓ ఎండి గౌస్, పిడిఎంవోలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు బీరప్ప,మల్లన్న స్వాముల ఆశీస్సులు ఉండాలి: నీలం మధు ముదిరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామంలో జరుగుతున్న బీరప్ప స్వామి, మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ, చిల్వరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అశోక్, సంజీవ్, దానయ్య, సందీప్ యాదవ్, ప్రవీణ్, కృష్ణ చారి,మల్లేష్,రాజు,కాళి,శంకర్, ప్రవీణ్, దత్తు, నందు, గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా స్వామి వారి ఆలయంలో తొలి వివాహ పత్రికను అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుపతి వెంకన్న ఆశీస్సులతో పటాన్చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ కొల్కురి రామచంద్రా రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి నియోజక వర్గం కౌలంపేట్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 17వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గోశిక అనసూయ వెంకటేశం, గోశిక ఉజ్వల రాజశేఖర్, గోశిక లయ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతితో ఉండాలని వేడుకున్నారు.కార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి, చిక్కుల మల్లేశం, డాక్టర్ శ్రీహరి, శంకర్ గౌడ్, జలంధర్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## వంగరి అశోక్ కుమార్‌ను పరామర్శించిన మెదక్ ఎంపీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జేఏసీ పటాన్చెరు నియోజకవర్గ కన్వీనర్, ఏబీవీపీ పూర్వ రాష్ట్ర నాయకుడు వంగరి అశోక్ కుమార్ సోదరుడు, పటాన్చెరు వాస్తవ్యులు వంగరి విజయ్ కుమార్ స్వర్గస్థులైన విషాద వార్త తెలిసి, వారి అంతిమ యాత్రలో పాల్గొని, నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వంగరి విజయ్ కుమార్ చేసిన సేవలను గుర్తుచేశారు.





# కుంభమేళా యాత్రికులకు ఘోర రోడ్డు ప్రమాదం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా వాసులు కుంభమేళా కి వెళ్ళి తిరిగి వస్తున్న ప్రాయణంలో వారణాసి వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఇరిగేషన్ డి ఇ వెంకటరామి రెడ్డి (46) అయన సతీమణి విలాసిని (40) అలాగే న్యాల్ కల్ మండలం మల్గి గ్రామానికి చెందిన మల్లారెడ్డి అక్కడికక్కడనే మృతి చెందారు. ఈ ఘటనపై వారణాసి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డ్ అందుకున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ఆంబాల ప్రభాకర్ (ప్రభు)









**హైదరాబాద్,ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీలలో పాల్గొన్న జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు)కు గత సంవత్సరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రభుకు 2025 సంవత్సరంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డునుసుప్రీం కోర్టు న్యాయవాది చేతుల మీదుగా అందుకున్నారు.ప్రభు ను ఈ అవార్డు ఎంపిక చేసి, ప్రోత్సహించినతెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రామారావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుకు ప్రయిడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# మాలమహానాడు, టీఆర్ఎస్ నాయకుల ముందస్తు ఆరెస్ట్..



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ వస్తున్న సందర్భంగా మాల సంఘ నాయకులను టిఆర్ఎస్ కు సంబంధించిన నాయకులను మాత్రమే ముందస్తు అరెస్టు చేశారు, మాల నాయకులలో బిజెపి కాంగ్రెస్ బీఎస్పీ టిడిపి సీపీఐ సిపిఎం పార్టీలకు అనుబంధంగా ఉన్న మాల సంఘ నాయకులు ఎవరిని కూడా అరెస్టు చేయడం లేదు కక్షపూర్తమైన కక్షతో బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్నట్లు భావిస్తున్నాం, అరెస్టు అయిన వారిలో గంటల రేణుక మహిళా విభాగం బొగ్గుల మల్లేశం, గంటల మహేందర్, బంటి, రాజేందర్‌లను త్రీటౌన్ లో నిర్బంధించారు.

# పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్ ఆవిష్కరణ

**- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి కుమార్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో కలిసి రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.



# పాత మద్యంపై కొత్త మద్యం ధరలు బాదుడు

**● పట్టించుకోని ఎక్సైజ్ శాఖ ● విస్తుపోతున్న మందు బాబులు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఉన్న పాత మద్యం పై కొత్త మద్యం ధరలు వసూల్ చేస్తున్న యాజమాన్యం ఇదేంటి అని అడుగుతున్న ప్రజలకు నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో కూడా ఇదే ఘటన చోటు చేసుకుంది. మద్యం దుకాణాల్లోకి వెళ్లి మద్యం తీసుకుంటూ ఉంటే పాత మద్యం విక్రయిస్తున్నప్పుడు, పాత మద్యం పై ఉన్న పాత రేటు తీసుకోకుండా అదనంగా ముప్పై నుండి నలభై రూపాయల వసూల్ చేస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తున్న ప్రజలకు ఆబ్కారీ శాఖ అధికారులను అడగ ండి అని నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారు. దీంతో మందు బాబులు బెంబేలెత్తుతున్నారు. ఈ విష యం ఆబ్కారీ శాఖ అనుమతి తోనే జరుగుతుందా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది. ఏదిఏమైనా ఆబ్కారీ శాఖ అధికారులు ఈ విషయం పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం...

**● 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ ● ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు ● బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం నిషేధం ● ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి ● నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ఫిబ్రవరి24(పీసీ డబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27న జరిగే మెదక్ –నిజామాబాదు –కరీంనగర్ –ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటన లో తెలిపారు.సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుంద న్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.8 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# ఇహ, పరలోక సాఫల్యత పిల్లలను హాఫీజే ఖురాన్ చదివిపించండి

**● జమియత్ ఆహ్లే హాదీస్ కు హాఫీజోద్దీన్ ఖాద్రి అండగా నిలిచారు.. ● మక్తబ్ ఫజీలుల్ రహమన్ వార్షికోత్సవంలో ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్...**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇహ పరలోక సాఫల్యత కోసం ప్రతి ముస్లిం తమ పిల్లలను, ఇంగ్లీషు మీడియం తో పాటు ఖురాన్ చదివిపించి, హాఫీజే ఖురాన్ చేసేందుకు కృషి చేయాలని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మదర్సా ఫజిలుల్ రహమాన్ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. గత 45 సంవత్సరాల క్రితం జమియత్ అహిలే హదీస్ అంటే చిన్న చూపు చూసే వారిని, అహిలే హదీస్ కు చెందిన వ్యక్తి ఆకాలంలో చనిపోయిన సందర్భంలో ముస్లిం స్మశానవాటికలో ఖననం చేయనివ్వకుంటే ఆనాడున్న కౌన్సిలర్ సయ్యద్ హాఫీజోద్దీన్ ఖాద్రీ, జమీయత్ అహిలే హదీస్ కు వారికి మద్దతుగా ఉండి ముస్లిం స్మశాన వాటికలో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించేందుకు సేవలదించాలని గుర్తు చేశారు. షా సాహబ్ మొహాళ్లకు చెందిన దివంగత అబ్దుల్ సలాం నూర్ భాయి, అబ్దుల్ మజీద్ అనే వ్యక్తుల అలుపెరుగని కృషి, పట్టుదలతో జమియత్ అహిలే హదీస్ ను కరీంనగర్ కు తెచ్చారని, పేర్కొన్నారు. ఎక్కడైతే జమీయత్ అహిలే హదీస్ ను తిరస్కరించారో ఎంత ఇంత జమీయ హదీస్ మక్తబ్, మదర్సాల నుండి ఇదే ఆమె నగర్, షా సహాబ్ మొహల్లాలో పిల్లలు ఖురాన్ను పారాయణం చేస్తూ, ఇస్లాం పట్ల అవగాహనను పెంచుకుంటూ, ఆధ్యాత్మికత వైపు మరలడం హర్షనీయమన్నారు. మదర్సా ఫజిలుల్ రెహమాన్ ఏర్పాటు చేసి ఉచితంగా ఇస్లామిక్ విద్యను అందిస్తూ, తన సొంత ఖర్చుతో బిల్డింగ్ను సమకూర్చి అందులో ఇస్లామిక్ ధార్మిక పండితులను నియమించి వారికి జీతభత్యాలను అందిస్తూ, ముస్లిం పిల్లలు ఇంగ్లీష్ మీడియంతో సమానంగా ఇస్లామిక్ విద్యను, సాంప్రదాయాలను పాటుస్తూ, క్రమశిక్షణతో నైతిక విలువలతో కూడిన జీవితం గడిపేలా వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతున్న ఆసిఫ్ భాయ్ ని గులాం అహ్మద్ ప్రత్యేకంగా అభినందించారు. మహమ్మద్ అనస్, మహమ్మద్ అయాన్, అబూ సయీద్, అనబియా తక్రిమ్ నాజీరా ఖురాన్ పూర్తి చేశారు. వీరిని గులాం అహ్మద్ హుస్సేన్ అభినందించారు. ఈకార్యక్రమంలో మౌలానా ఆక్కాస్ మదని, మౌలానా ముజీబ్, మౌలానా అబ్దుల్ సమీ, మాజీ కార్పొరేటర్ శర్ఫుద్దీన్, హాఫీజుల్లా, సిరాజ్ రెహ్మాన్, మసియా భాయి, మౌలానా రిజ్వాన్, అబ్దుల్ రహీం, అబ్దుల్ హకీం, తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు మల్లన్న జాతరలో బోనాలతో కార్పొరేటర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం మల్లన్న జాతర కార్యక్రమంలో చివరిరోజు సందర్భంగా రామచంద్రపురం మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి(మల్లన్న గుడి) ఆలయంలో మల్లన్న గుడి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతున్న పోచమ్మ తల్లి బోనాల ఊరేగింపు,ఘటం కార్యక్రమంలో ఆలయ కమిటీ,కురుమ సంఘం నాయకులతో,కుటుంబ సభ్యులతో, కలిసి పాల్గొన్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్, ఈ సంధర్భంగా కార్పొరేటర్ పుష్ప మట్లాడుతూ స్థానిక ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మల్లికార్జున స్వామి వారిని కోరినట్లు చెప్పారు.

# కామారపు గంగమ్మ సేవలు చిరస్మరణీయం...

**● ఎమ్మెల్సీ అభ్యర్థి రవీందర్ సింగ్, పిసిసి కార్యదర్శి రోహిత్ రావు**





**కరీంనగర్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప తల్లి కామారపు గంగమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ మేయర్, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్, టీపీసీసీ కార్యదర్శి మేనేని రోహిత్ రావు అన్నారు. కామారపు చెన్నప్ప తల్లి గంగమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో.. రిషి ద ప్లే స్కూల్లో నిర్వహించిన సంతాప సభకు హాజరై గంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కామారపు చెన్నప్ప సోదరులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంచికి మారుపేరుగా అందరితో కలివిడిగా ఉండి తన కుమారులు విద్యాసంస్థలను నెలకొల్పి పేదల పిల్లలకు రాయితీతో కూడిన విద్యను అందించే సంకల్పంలో గంగమ్మ పాత్ర గొప్పదని ఆమె సేవలు చిరస్థాయిగా చిరస్మరణీయంగా మిగిలిపోతాయన్నారు. గంగమ్మ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిషి విద్యాసంస్థల చైర్మన్ కామారపు చెన్నప్ప యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, సామాజిక కార్యకర్త ఆమీర్, రిషి స్కూల్ ఇన్చార్జ్ కామారపు కౌశల్, బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రచారం





**మానకొండూరు,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటారని, సమస్యలను సత్వరం పరిష్కరిస్తారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దని, కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు మేలు జరుగుతుందని చెప్పారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, కత్తి మల్లయ్యగౌడ్, నందగిరి మల్లేశం, కోండ్ర అర్జున్, తాళ్ల కిరణ్, తాళ్ల నరేష్, రొడ్డ అంజయ్య, పిట్టల వెంకన్న, కోండ్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు







**పెద్దపల్లి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి వార్త ,శ్రీరాంపూర్ మండలంలోని శ్రీరాంపూర్ ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్స్ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు క్రీసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్ల అయాజ్ ,సీఈవో సయ్యద్ తాహ బిలాల్ ,ఎండి జమీరుద్దీన్, గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం లీడ్ గ్రూప్ తో అనుసంధానమైన ప్రతి తరగతి గది లో %ూ. జు. ఌ% టీవీ తో డిజిటల్ విద్య విధానం అమలు చేస్తామని ప్రకటించారు.దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా వి ధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు.ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త పడాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉండాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని మా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకి చిన్ననాటి నుండి చరవాణి పట్ల ఆకర్షితులు అయ్యేలా పెంచుతున్నారని అలాంటి వాటిని తగ్గించాలని అన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు రకరకాల వంటకాలు స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు అందులో రకరకాల స్వీట్స్, మొక్కజొన్న గారెలు,రాగి జావా చికెన్ బిర్యాని ఆల్వా, మొలకలు చపాతిలు, పూరీలు, ఉగాది పచ్చడి, హరీస్, మొక్క జొన్న గుడాలు, నువ్వులు పల్లీలు పేలాలతో తయారుచేసిన లడ్డులు తదితర 110 రకాల వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ జిల్లా నాయకులు మునీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజన వేనా సదయ్య పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి, ఏం సి మెంబర్స్, పింగిలి మల్లారెడ్డి. తదితరులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ నజీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్ జర్నలించార్జ్ ఫర్జానా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పట్టభద్రులు చూపు కాంగ్రెస్ వైపు...

**● ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ● సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దావోస్ వేదికగా తెలంగాణకు రెండు లక్షల కోట్ల పెట్టుబడుల వెల్లువ**

**● ప్రైవేట్ రంగంలో వేలాది మందికి ఉపాధి కల్పన**

**● యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ● ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు పట్టం కట్టాలి**

**● కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి: నీలం మధు ముదిరాజ్..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబద్రులు ఉన్నారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గంలోని అశోక్ నగర్ సితార గ్రాండ్ లో పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు, మెట్టు సాయి, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించాలన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబద్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట అంక్షారెడ్డి , ప్రధాన కార్యదర్శులు రఘురాం శివాంత్ రెడ్డి, షామిలి, పట్టభద్రులు,పటాన్చెరు నియోజకవర్గ మున్సిపల్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో తన వ్యవసాయ భూమిలోని చెట్టుకు ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి. మొగుళ్ళపల్లి ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు అరకంతపు రాజు (38) గ్రామ శివారులోని తనకు ఉన్నటువంటి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో. పంట సాగు చేసేందుకుగాను అప్పులు చేసి పత్తి, మిర్చి పంట వేయగా పంట దిగుబడి రాక ఆర్థికంగా తీవ్ర నష్టపోయిన రైతు అరికంతపు రాజు తీవ్ర మనస్థాపానికి గురియై ఆదివారం రాత్రి 10:30 గంటల సమయంలో. తన భార్యకు మిర్చి తోటకు నీళు పెట్టి వస్తానని చెప్పి. తిరిగి రాకపోవడంతో. సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో. పంట చేనులోని వేప చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య అరికాంతపు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. అశోక్ తెలిపారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె తప్పదు.!

**- మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్**




**వరంగల్,ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ నందు పని చేస్తున్న వర్కర్స్‌కు 7 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ KMC మెయిన్ గేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది తేది 03-03-2025 లోపు పెండింగ్ వేతనాలు చెల్లించని పక్షం లో 04-03- 2025 రోజునుండి సమ్మె చేస్తామని తెలియచేయడం జరిగింది కావున ఇప్పటికైనా కార్మికులకు రావలసిన 7 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రిన్సిపాల్ Dr కాటం రాంకుమార్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో KMC బ్రాంచి నాయకులు అల్లం రమేష్,దేవరకొండ రాణి, కే పరమేష్, బిట్ల రాము, పల్లె రాజకుమారి బరుపాటి యాకయ్య , హన్మకొండ రవి,మేకల బాబు, MD, అతిక్, మంద కవిత , డి రమేష్ ,మేకల సుమన్ , కే.సునీత , పి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## హేతువాదాన్ని అలవర్చుకోవడమే గాడ్గేబాబాకు నిజమైన నివాళి



**మేడ్చల్,ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు బహుజన మహాసభ - మడ్డైల్యాండ్ ఆధ్వర్యంలో మన దేశీయ గొప్ప హేతువాది, ఇండియన్ సోక్రటీస్ సంత్ గాడ్గేబాబా 149వ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ముంబైలోని మడ్డైల్యాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఆరంభంలో కార్యకర్తలు దేబుజి చిత్రపటాన్ని చేతబూని జోహార్లు తెల్పారు. ఈ సందర్భంగా మహాసభ ప్రముఖులు ఆవుల చిన్నబసప్ప మహారాజ్ మాట్లాడుతూ గాడ్గే దేబుజి తన జీవితాంతం మూడనమ్మకాలకు విరుద్ధంగా సామాన్య జనానికి అర్థమైయేటట్లు హేతువాదాన్ని ప్రచారం ప్రసారం చేశారని, రాళ్ళను రప్పలను దేవుడిగా నమ్మడం కంటే అభాగ్యులను ఆదుకోవడంలోనే పుణ్యం లభిస్తుందని, దేనిని గుడ్డిగా నమ్మకుండా ప్రతి అంశాన్ని తర్కించాలని ఎలుగెత్తి చాటిన గొప్ప హేతువాది దేబుజి. మరోవైపు శ్రమజీవులు మద్య పానీయాల నుంచి దూరం ఉంటూ, తమ పిల్లల్ని ఉన్నత చదువుల కోసం ఎనలేని కృషి చేయాలని హితబోధ చేసిన మహనీయులని చిన్నబసప్ప కొనియాడారు. ఈ జయంతిలో మహాసభ సభ్యులైన సిందాల్ డేవిడ్, సప్పాగ నాగరాజ్, బుర్ల అంజి, అడ్డకుల చౌదరి, బజ్జీల రాం, ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్) నాయకులు కున్బి నారాయణ, జంగం లింగోజీ, ఎమ్ల సాయులు, తుమ్మల మార్కు, నేరే డేనియల్, అర్. ఇజాక్, కార్మిక నేతలైన చౌవల్ రమేష్, నరపాక లక్ష్మణ్ మహారాజ్, గాయకులు భీంరత్న మాలజీ, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## ప్రతి మనిషికి విద్య బలమైన ఆయుధం

**● తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ● కూకట్ పల్లి ఎంఎల్ఏ అరికెపూడి గాంధీ ● మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**




**మేడ్చల్,ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్య బలమైన ఆయుధమనిఈ ఆయుదాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం కూకట్ పల్లి మండలంలోని ఎల్లమ్మ బండ లో అక్షయ విద్య కమ్యూనిటి లెర్నింగ్ అండ్ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్ ను గవర్నరు ప్రారంభించారు.ఈ కమ్యూనిటి హాల్ లో చిన్నారులకు అవసమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసారన్నారు.చిన్న చిన్న ప్రైవెటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 1 నుండి 6 వతరగతి చిన్నారులకు ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా ఇక్కడ చదువు చెప్పడము ఎంతో హర్షనీయమని గవకర్నర్ అన్నారు.ఈ ప్రాంతంలో ఇంటర్ డిగ్రీ చదువుకునే విద్యార్థులే వీరికి పాఠాలు చేప్పడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.ఈ సెంటర్ ను నిర్వహిస్తున్న అక్షయ ఫౌండేషన్ వారికి గవర్నర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎంఎల్ఏ అరికెపూడి గాంధీ, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం, అక్షయ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్



**పరకాల, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (మంగళవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 9666919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**● టిడబ్ల్యూ జెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన**



**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారా నైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని ప్రభుత్వమే భరించాలని అన్ని ప్రభుత్వ కార్పొరేట్ ఆసుపత్రిలో అమలయ్యే విధంగా చొరవ చూపాలని కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని ఇప్పటికే రెండుసార్లు వాయిదా ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉద్యోగుల రక్షణ మాదిరిగా ప్రత్యేక చట్టం తేవాలని మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుండి ఇంటి వరకు యాజమాన్యాల భద్రత వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ రాజు గౌడ్, పి గోపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, దామెర రాజేందర్ ,డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్ సోమ నరసయ్య, కే అశోక్, ఎల్ రఘుపతి, కార్యవర్గ సభ్యులు మంద రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్, సంపత్ రెడ్డి, ప్రపల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి ఆహ్వానించిన రాకేష్ రెడ్డి

**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పి సి డబ్ల్యూ న్యూస్):** ఈ నెల 26 న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ, హయగ్రీవ గ్రౌండ్స్ లో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సోమవారం కేటీఆర్ ను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసి, ప్రత్యేకంగా ఆహ్వానించిన రాకేష్ రెడ్డి. ప్రతీ సంవత్సరం ఓరుగల్లు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవం ఉట్టిపడేలా మహా శివరాత్రి నిర్వహిస్తున్నామని, ఈ సారి వేడుకలకు హాజరవ్వాలని కోరిన రాకేష్ రెడ్డి.తప్పనిసరి హాజరవుతానని తెలిపి, వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్న కేటీఆర్.గత వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్, పద్మశ్రీ మాడుగుల నాగఫని శర్మ, పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు, తనికెళ్ళ భరణి, గంగాధర శాస్త్రి, శశిధర్ శర్మ, జేడి లక్ష్మి నారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, హాజరైన విశేషాలు వివరించిన రాకేష్ రెడ్డి.అలాగే ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, దేశపతి శ్రీనివాస్, పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య లాంటి వారు వస్తున్నారని తెలిపారు.



## రంజాన్ మాసం కోసం ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని కార్యాలయంలో సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో ఉన్న మసీద్ ల పరిసర ప్రాంతాలలో శానిటేషన్ సరిగ్గా ఉండాలని చెప్పారు.ఇస్తార్ విందులు ఏర్పాట్లు చెసే చోట్ల లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి రూపేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## అడిషనల్ కలెక్టర్ మహేందర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, రఘునాథపల్లి మండల వాస్తవ్యులు చీమలపాటి మహేందర్ జీ తల్లి చీమలపాటి రాధాబాయి ఇటీవల మరణించగా నేడు వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేందర్ జీ గారిని, వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వైఫల్యాలనేవే లేవు: డా. పిల్లుట్ల స్వామి



**మేడ్చల్, ఫిబ్రవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ ప్రపంచంలో వైఫల్యాలనేవి లేవు. ఇది వంద శాతం నిజం. మనకు ఎదురయ్యే ప్రతి అవరోధం, ప్రతి వెనుకడుగు ఒక గొప్ప పాఠం. విజయం సాధించలేకపోవడం వైఫల్యం కాదుబీ అది మన ప్రయాణంలో ఒక భాగం. ప్రతి ప్రయత్నం మనలో కొత్త అనుభవాలను, విలువైన పాఠాలను నేర్పిస్తుంది.విజయం అనే లక్ష్యానికి చేరుకోవాలంటే, మార్గంలో ఎదురయ్యే ప్రతి అవరోధాన్ని నేర్చుకునే అవకాశంగా చూడాలి. ప్రతి చిన్న కష్టం మనకు కొత్త దిశను చూపుతుంది. గొప్ప విజేతల జీవితాలు చూస్తే, వారు ఎన్నో సార్లు ప్రయత్నించి, తప్పులు చేసి, వాటినుంచి నేర్చుకుని ముందుకు వెళ్లిన వారే అని తెలుస్తుంది.పరాజయాన్ని అనుభవించకుండా ఏ ఒక్కరు గొప్ప విజయాన్ని సాధించలేరు. ఒకసారి ఓడిపోయిన తర్వాత కూడా మనం ధైర్యాన్ని కోల్పోకుండా మళ్లీ ప్రయత్నించడం నిజమైన విజయానికి తొలి అడుగు. నిజానికి, అసలు వైఫల్యం ఏదైనా ఉందంటే, అది ప్రయత్నించకుండా ఉండటమే.వైఫల్యాన్ని భయపడాల్సిన అవసరం లేదు. దానిని సమర్థంగా అర్థం చేసుకుని, మరింత మెరుగ్గా ఎలా చేయాలనే దిశగా ఆలోచిం చాలి. ఈ దృక్పథాన్ని అవలంబించే వారికి విజయవంతం కావడం ఖాయం. కాబట్టి, వైఫల్యాలు లేవు అనే భావనతో, ప్రతి కష్టాన్ని ఓ కొత్త అవకాశంగా స్వీకరించి, ముందుకు సాగుదాం!

## పరకాల ఎమ్మెల్సీ ఎలక్షన్ బూతుల సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్



**పరకాల, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పరకాల బూత్ నెంబర్ 27, నడికుడ బూత్ నెంబర్-29 లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటును చూడాలని సూచించారు. డిసిపితో పాటుగా, పరకాల, నడికూడ తాసిల్దార్, పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొనడం జరిగింది.



## పార్టీ మరియు ఇఫ్టూ నుండి జయరాం బహిష్కరణ

- స్పష్టం చేసిన ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి.
- నిర్మాణాత్మమైన పని విధానం స్థానంలో వ్యక్తిగత గ్రూపు పనివిధానం
- ప్రజా ఉద్యమాలకు నష్టదాయకం అని పత్రిక ప్రకటనలో వెల్లడి.

**రాజమండ్రి, ఫిబ్రవరి-24 (పీసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ నుండి ,ఐ.ఎఫ్.టి.యు.(ఇఫ్టూ - శ్రామిక స్పందన) రాష్ట్ర అధ్యక్ష బాద్యతల నుండి రాజమండ్రికి చెందిన బి.జయరాం ను బహిష్కరిస్తున్నామని ఐ.ఎఫ్. టి.యు. జాతీయ కన్వీనర్ సోమవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడించారు. 2025, ఫిబ్రవరి-24 న పార్టీ, ప్రజా సంఘాల ముఖ్య నేతల నిర్ణయం మేరకు జయరాంను అన్నిరకాల బాద్యతల నుండి తొలగిస్తూ తీర్మానించిందని పేర్కొన్నారు. రాజకీయ, నిర్మాణ పరమైన పార్టీ వ్యతిరేక విధానాలను అనుసరించడం వలనే బహిష్కరణ చర్య తీసుకున్నామని అన్నారు. తన వ్యక్తిగత పనివిధానం వలన పార్టీ, ప్రజాసంఘాలను దెబ్బతీస్తున్న క్రమంలో రెండు నెలలు కిందట తన పనివిధానం మార్చుకోవాలని సూచిస్తూ, ఆరునెలలపాటు సస్పెండ్ చేయడం జరిగిందని తెలియజేశారు. కుక్కతోక వంకర అన్నట్లుగా మళ్ళా పార్టీ, ప్రజా సంఘాల నాయకత్వానికి తెలియకుండా పార్టీ పేరుతో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడమే గాకుండా, వ్యక్తిగత నైతిక విలువలు కూడ కోల్పోయాడని అన్నారు. ఇలాంటి వ్యక్తుల వలనే పార్టీ, ప్రజాసంఘాలలో నిర్మణాత్మకమైన పనివిధానం స్థానంలో వ్యక్తిగత గ్రూపు పనివిధానం ప్రజా ఉద్యమాల అభివృద్ధికి తీవ్ర నష్ట దాయకం అని బావించి, జయరాంపై బహిష్కరణ చర్యను తీసుకున్నామని అన్నారు. ఇకమీదట జయరాం కు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టితోగాని, ఇఫూ (శ్రామిక స్పందనతో) గానీ ఎలాంటి సంభందం లేదని ప్రకటించారు. భవిష్యత్ లో జయరాం నిర్వహించే ఎలాంటి కార్యక్రమం అయిన తమకు సంబందం లేదనే విషయాన్ని విప్లవ ప్రజానీకం గ్రహించాలని తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- ప్రతి జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి
- టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్



**పెద్దపల్లి ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టు లపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్ఫాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్లో కరీంనగర్ జిల్లాకు దేశంలోనే 10వ స్థానం కల్పించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి...

**హైదరాబాద్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా సమీక్ష సమావేశం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా. తను మాట్లాడుతు న్యారీ న్యాయ్ సమ్మేళన్ లో భాగంగా ఇండియా లో ఒక లక్ష మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ చేపించి తెలంగాణ ను మొదటి స్థానంలో నిలబెట్టి నందుకు జిల్లా అధ్యక్షులను అభినందించడం జరిగినది.అదేవిధంగా మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ లో కరీంనగర్ జిల్లాను దేశంలో 10 వ స్థానంలో నిలిపినందులకు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకం: న్యాయవాది విశ్వ



**మహబూబాబాద్, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర కీలకమని ప్రముఖ న్యాయవాది విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో పాత,కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల టేబుల్స్ తో ఉన్నటువంటి ఏఎల్టి పబ్లికేషన్ పుస్తకాలను న్యాయవాదులకు,న్యాయశాఖ ఉద్యోగులకు బహూకరించారు.అనంతరం విశ్వ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో చట్టాల అమలులో గణనీయమైన పాత్ర పోషిస్తున్నది న్యాయవాదులేనని అయన అన్నారు. ప్రజా ఆమోదం లేని చట్టాలు ఆచరణలో అమలుకు నోచుకోవని ఆయన అభిప్రాయపడ్డారు.చట సభలకు ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు అశేష ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించాలని అన్నారు. ఉన్నత వర్గాలకు తమ ఆనంగులకూ ఉపయోగపడే చట్టాలను చేసినట్లయితే ఆ ప్రజా ప్రతినిధులను ప్రజలు నిర్ద్వందంగా తోసిపుచ్చుతారని అన్నారు.ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం 2023 చట్టాలను ఈ పుస్తకాలలో సెక్షన్లవారిగా పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ పుస్తకాలు న్యాయవాదులకు చాలా ఉపయుక్తంగా ఉంటాయని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాది మామిడాల సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, భూక్య మోహన్ నాయక్, నీరిటి రాజమణి, సూర్ణపాక హరిబాబు, తోనకనూరి సైదులు, విజయ, వి. రామకృష్ణ, జె.ఎఫ్.సి.ఎం. కోర్టు సూపరిండెంట్ వూడుగుల సంతోష్, అదనపు జె.ఎఫ్.సి.ఎం. కోర్ట్ సూపరిండెంట్ డోలి అనిల్ కుమార్ తదితరులకు ఈ పుస్తకాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుర్ర మున్నాభాయ్, వై.యాకన్న, జర్పుల సురేష్, భూక్య సురేష్, మణికొండ ప్రవీణ, న్యాయవాద క్లర్కులు సిహెచ్ కృష్ణ, భానోత్ వెంకన్న, సింగం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన సీఎం





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానంలో జరిగిన నిర్వహించిన పట్టభద్రుల సంకల్ప సభ అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వాగతం పలికారు. సీఎం వెంట ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మకుమార్, పెద్దపల్లి, చొప్పదండి,జగిత్యాల, రామగుండం శాసనసభ్యులు సీహెచ్ విజయరమణారావు, మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్ కుమార్, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, మాజీ ఎమ్మెల్సీ తానిపర్తి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీలు పురమల్ల శ్రీనివాస్, వొడితెల ప్రణవ్ రావు,రాష్ట్ర యూత్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు.ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తా..

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి అపర భగీరథయత్నం ● పంట పొలాలకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యం ● రైతుల కళ్ళల్లో ఆనందం నింపడానికి అహర్నిశలు కృషి ● వచ్చే వర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తా ● ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటా.. ● ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే వర్షాకాలం లోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల జాతీయ రహదారి నుండి (15L నుండి 20L) జీడికల్ వరకు గల అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువ, ఉప కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 15L, 16L, 17L, 18L, 19L, 20L ఉప కాలువల వెంట తిరిగి స్వయంగా పరిశీలించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల రైతులకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా ఎండను సైతం లెక్కచెయకుండా సుమారు 3గంటలు కాలువల వెంట తిరిగి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. నత్తనడకన నడుస్తున్న కాలువల పనుల పట్ల అసహనం తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎన్ని రోజులలో పూర్తి చేస్తారో సాయంత్రం లోగ రిపోర్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఒకపక్క నీళ్లు లేక రైతుల పంటలు ఎండిపోతుంటే పనులు చేయకుండా కుంటి సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. చేసే పనులలో సైతం ప్రమాణాలు పాటించడం లేదని ఇలాగైతే అధికారులకు, కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయిస్తానని ఫైర్ అయ్యారు. గత 18ఏళ్లుగా ఒకే కాంట్రాక్టర్ ఎందుకు కొనసాగిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. డిఈ, ఈఈ స్థాయి అధికారులకు ఒక ప్రధాన కాలువ కింద ఎన్ని ఉప కాలువలు ఉన్నాయి?, ఎన్ని తూములు ఉన్నాయి?, ఆ కాలువ నీటి సామర్థ్యం ఎంత?, ఎంత ఆయకట్టు ఉంది..? అనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. అశ్వరావు పల్లి కుడి ప్రధాన కాలువ ద్వారా 43వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని అందులో రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలలోనే 30వేల ఎకరాలు ఉందని తెలిపారు. ఈ కాలువ నిర్మాణానికి 2007లోనే 320కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు. కానీ గత 18ఏళ్లుగా పాలకుల అలసత్వం, అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రోజు వరకు కూడా నీరు అందడం లేదని అన్నారు. అశ్వరావుపల్లి కుడి ప్రధాన కాలువలో 24ఉప కాలువలు ఉన్నాయని ఇందులో 20L ఉప కాలువ పెద్దదని ఈ 20L కాలువ ద్వారానే జీడికల్, గుమ్మడవల్లి, సిరిపురం, రామచంద్రగూడెం వరకు నీరు చేరాల్సి ఉందని వివరించారు. కానీ కొన్ని చోట్ల భూసేకరణ పూర్తి చేయకుండా మరియు చిన్న చిన్న అండంకులను సాకుగా చూపుతూ పనులు నిలిపివేశారని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత గత ఏడాది నుండి అనేక సమీక్షలు నిర్వహించి పనులు ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నానని వెల్లడించారు. కాంట్రాక్టర్ కు బిల్లులు సైతం ఇప్పించి పనులు చేయిస్తున్నానని అన్నారు. 15L నుండి 20L వరకు కాలువల పరిశీలనలో కాలువలలో పూడిక, చెట్ల తొలగింపు, తూముల ఏర్పాటు, కాలువల ఏర్పాటు పనులను గుర్తించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు కాలువల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులు సహకరిస్తే ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, రైతులు సైతం చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకొని పనులు సజావుగా సాగెందుకు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ సీజన్ లోనే భూసేకరణ సమస్యలు, అసంపూర్తి పనులను పరిష్కరించి వచ్చే జూన్, జులై నాటికీ జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 18ఏళ్ళు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు.... ఇప్పటి వరకు కాలువల వెంట ఎవరూ తిరగలేదు.... ఇప్పుడు నేను వెంట పడుతున్న కాబట్టి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏదీ ఏమైనా వచ్చే వర్షాకాలంలోపు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజలకు ఇచ్చిన హామీ నిలబట్టుకోవడమే కాదు జీడికల్ రామచంద్రస్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని పేర్కొన్నారు. జీడికల్ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జనగామ నుండి జీడికల్ వరకు రోడ్డు మంజూరు అయిందని మే నెల వరకు పనులు ప్రారంభిస్తానని తెలిపారు. ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే 45లక్షలు మంజూరు చేసానని అన్నారు. **బీజేపీ, బిఆర్ఎస్ లు బీసీ కుల గణనను అంగీకరించడనికి సిద్ధంగా లేవు....** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చెస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అందించాలని చూస్తుంటే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు దానిని ఒప్పుకోవడానికి సిద్ధంగా లేవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వీళ్ళిద్దరికీ తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు బీసీ కుల గణనపై మాట్లాడే నైతిక అర్హతలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అదనంగా ఒక్కరూపాయి కేటాయించలేదని, కిషన్ రెడ్డి కి నిజంగా తెలంగాణ పై ప్రేమ ఉంటే ఒక 1000కోట్ల ప్రాజెక్టు తీసుకువచ్చి చూపించాలని సవాల్ విసిరారు. దేశంలో సిగ్గుమాలిన మంత్రులు ఎవరైనా ఉన్నారు అంటే అది కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాత్రమేనని విమర్శించారు. బీజేపీ తెలంగాణ వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కిషన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని అవి కలలుగానే మిగిలిపోతాయని తెలంగాణ ప్రజలు ఏట్టిపరిస్థితుల్లో బీజేపీకి అవకాశం ఇవ్వరని స్పష్టం చేశారు. **4ఏళ్ల వరకు బిఆర్ఎస్ ఉంటుందో... ఉండదో.....** అధికారం కోల్పోయిన ఏడాదికే బిఆర్ఎస్ పార్టీ, నాయకులు ఆగం ఆగం అవుతున్నారని ఏద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఇంకా 4ఏళ్ళు ఓపిక పట్టాలని, అప్పటిదాకా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందో... ఉండదో అని అన్నారు. కేసీఆర్ పరిమితికి మించి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారాని ఆరోపించారు. వాళ్ళు చేసిన అప్పులకు మిత్తిలుకడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. **దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం..** దేశంలోనే ఎక్కడా లేని విధంగా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి షెడ్యూల్ కులాల వర్గీకరణకు కల్పించే మొట్ట మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలవబోతుందని అలాగే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే మొదటి రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన మొహమ్మద్ రహమతుల్లా

**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటకు చెందిన మహమ్మద్ రహమతుల్లా గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యుఐ విద్యార్థి నాయకుడిగా, సోషల్ మీడియాలో జిల్లా స్థాయి నుండి జాతీయస్థాయి వరకు కో-ఆర్డినేటర్ గా పనిచేసి ఐదు రాష్ట్రాల కర్ణాటక, ముంబై, ఒడిస్సా, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జిగా క్రియాశీలకంగా పని చేసినందుకు తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి అవకాశం ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహ్మద్ అంకుష్ కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నిరసన..




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీఅడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కరీంనగర్ లో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**ఖానాపూరం ఫిబ్రవరి 24, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండల అశోక్ నగర్ గ్రామంలోముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఉన్నటువంటి రాయపురం పాల్ 60000 జనగం సుహాసిని 36000 ఇద్దరికి చెక్కులను శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశల మేరకు అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్జి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏయంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి ఇరుకు ప్రభాకర్ బండి సంజీవ మాజి వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య యూత్ అధ్యక్షులు కుస మునిందర్ బుర్ర మురళి ఈసం నరసయ్య అలువాల రమేష్ భూక్య భద్రు కదురు సమ్మయ్య మండల నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

● సద్దాం అన్న భరోసా ఆర్థిక సహాయం

● ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న



**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిచర గ్రామానికి చెందిన ఏలూరి రమేష్ మృతి చెందగా.., విషయం తెలుసుకొని, సోమవారం వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుల సంఘ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించారు. వారి వెంట వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, %NSUI% మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, స్టే?ఘనపూర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, యువనాయకులు కూరపాటి శ్రీకాంత్, రాజేష్, మరియు కుల సంఘ పెద్దలు ఏలూరి కరుణాకర్, రామంచ సుధాకర్, ఎల్లయ్య, నరేష్, కొమురయ్య, తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు



## జ్ఞాన్ ఓక్ స్కూల్ వార్షికోత్సవంలో మాజీ జడ్పీటిసి గడీల శ్రీకాంత్ గౌడ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24(పిసిడబ్ల్యు న్యూస్):** పటాన్ చేరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ ముత్తంగి గ్రామ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన జ్ఞాన్ ఓక్ స్కూల్ వార్షికోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులను అభినందించిన అనంతరం తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్స్ అందజేశారుకాసు ట్యుటోరియల్ సెంటర్ గా ప్రారంభించి జ్ఞాన్ ఓక్ స్కూల్ వరకు ఎంతో అనుభవంతో కొనసాగుతున్న స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి విద్యను విద్యార్థులకు అందించి వారు ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యులు రెహాన్,నిసారుద్దీన్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినిలు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి: మానకొండూర్ ఎమ్మెల్సీ ఇంచార్జ్, పిసిసి కోఆర్డినేటర్ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: అదిలాబాద్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్ పట్ట బద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తరపున మానకొండూర్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మరియు పిసిసి కోఆర్డినేటర్ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి గన్నేరువరం మండలకేంద్రంలో వివిధ స్కూల్లో కళాశాలలో సిబ్బందిని మరియు గ్రామంలోని పట్ట బద్రులని 27 రోజునాడు జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్. నాయి నరసింహారెడ్డి. చిన్ని సందీప్ రెడ్డి కాల్వ నరేష్. ప్రదీప్ రెడ్డి. అజయ్ రెడీ.నరేష్.అశోక్.రవి తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్సీ కవిత





**పరకాల, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాలలో భూపాలపల్లి జిల్లా జాగృతి ఇన్చార్జి అమ్మ అశోక్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి, తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై అమ్మ అశోక్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాల్ పల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి, జిల్లా జాగృతి నాయకులు, మహిళలు, పార్టీ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి మానస దేవి ఆలయనికి ప్రత్యేక అర్టీసీ బస్సులను నడుపాలి..

### - సీనియర్ నాయకుడు మల్లయ్య గౌడ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం లోని ఖాసింపేట్ గ్రామంలోని శ్రీ స్వయంభు మానస దేవి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను బుర్ర మల్లయ్య గౌడ్ కోరారు. అనంతరం మాట్లాడుతూ ఇతర రాష్టాల,జిల్లాల నుంచి మానసా మహా క్షేత్రంలో మహా లింగము వీరభద్ర స్వామి వార్లకు అత్యంత వైభవంగా ఉత్సవములు నిర్వహిస్తారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ప్రజలు సౌకర్యం కోసం మహాశివ రాత్రికి ప్రత్యేక అర్టీసీ బస్సులను నడుపాలి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర ప్రభుత్వంన్ని కోరారు.

## మైలారం గ్రామంలో విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమం

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం లోని మైలారం గ్రామంలో విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను రైతులకు అవగాహన పెంపొందించడానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చెప్పటామని, ఇందులో కరెంటు సరఫరా , వోల్టేజ్ గురించి వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విషయాల పై ఆవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించాలని , ప్రమాదాల భారీ పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" కూడా చేపట్టడం జరిగిందని ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతామన్నారు.ఎర్తింగ్ సరిగ్గా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రమాదబరితంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు.రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, ఎల్లప్పుడూ వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్,నరేందర్ ఏడిఈ,కె. ఆంజనేయులు ఏఈ, రామచంద్ర రెడ్డి ఎల్ఐ, ఖాసీంపేట, శ్రీకాంత్ ఏఎల్ఎం మైలారం, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత - మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న నేపథ్యంలో ఈరోజు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధు సూదన్ తో కలిసి కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని, రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలను నివారించడానికి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

- టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు



**జగిత్యాల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, అధికారుల సమస్యలన్నీ పరిష్కారామావుతాయని టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీ.ఎన్.జీ ఓ.ల జిల్లా సంఘ భవన్ లో ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడారు. కొద్ది రోజుల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రస్తుత ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలయిన పెండింగ్ డి.ఏ.లు, పీ.ఆర్.సీ, సీ.పి.ఎస్.రద్దు, ఈహెచ్ యస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల మరియు వివిధ శాఖల సమస్యలపై చర్చలు జరిపామన్నారు. ముఖ్యమంత్రి తాము చర్చించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని,వచ్చే ఆర్థిక సంవత్సరంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.అలాగే వచ్చే ఏప్రిల్ లేదా మే మాసం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా ఎల్.బి.స్టేడియంలో భారీ సదస్సు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.టీ.జి.ఉద్యోగ సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ ప్రభుత్వం లో భాగస్వామ్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేయడానికి అహర్నిశలు కృషిచేస్తామని తెలిపారు. అనంతరం టీ.ఎన్.జీ.ఓ.ల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి,గెజిటెడ్ అధికారుల సంఘం పక్షాన జిల్లా అధ్యక్షుడు కందుకూరు రవి బాబు, పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య,వివిధ సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టిజిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులని ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో టీ గెజిటెడ్ అధికారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, టీ.ఈ.జేఏసి.జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, టిజిఓ జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సహా అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, క్లాస్ ఫోర్ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, వేణు, టిఎన్జిఓ మరియు టిజిఓ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, గణేష్, విజేందర్, అశోక్ రాజు, రాజేందర్ రెడ్డి, హన్మంత రెడ్డి, రవి చంద్ర, రవీందర్, వేణు, మమత, శైలజ, శ్రావణి, ఉమేశ్వరి, శైని మాత్యు, భాగ్య, అరుణ, మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, సంపత్, రాంకిషన్ రావు, సంతోష్, ప్రదీప్, అసద్, హరి ప్రసాద్, మోహన్, ముజాహిద్ ఖాన్, మెట్టు దాస్, సత్యనారాయణ, రవీందర్, కిరణ్, మహేష్,వివిధ సంఘాల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే, రామడుగు సింగిల్ విండో చైర్మన్

**రామడుగు, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొడిమ్యాల రాజేశం విజయ కుమారుడు కొడిమ్యాల ధర్మేందర్ - ప్రసన్న రిసెప్షన్( శ్రీలక్ష్మి గార్డెన్ షా నగర్) కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్లు మామిడి తిరుపతి, గంట్ల వెంకట్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు సైండ్ల కవిత కరుణాకర్, జూపాక తులసిప్రియ మునిందర్, ఒంటెల వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు: జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు. ఈనెల 27న జరిగే మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# జిల్లాలో యూరియా కొరతతో ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం బారులు తీరిన రైతులు



**జగిత్యాల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయం ఎదుట యూరియా కొరత ఉండడంతో సోమవారం ఉదయం ఆరు గంటల నుండి క్యూలో బారులు తీరిన రైతులు. ఎండ ఉండడంతో పాస్ బుక్కులు, ఆధార్ కార్డ్ లు క్యులైన్లో ఉంచిన రైతులు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో ఎకరానికి రెండు యూరియా బస్తాలు ఇచ్చారని, ఇప్పుడు ఒకటే బస్తా ఇస్తున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా సకాలంలో రైతులకు యూరియా అందేలా చూడాలని కోరారు.

# రజితోత్సవ వేడుకలకు సిద్ధమైన శ్రీమడలేశ్వర స్వామి ఆలయం



**జగిత్యాల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మడే లేశ్వర స్వామి ఆలయ రజితోత్సవ(25) వార్షికోత్సవ వేడుకలు 25 వ తేదీ మంగళవారం ప్రారంభం కానున్నాయి. మంగళవారం ఉదయం మూలవిరాట్ కు అభిషేకము, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, అంకురార్పణ, రక్షాబంధనము ,దీక్ష స్వీకారము సాయంత్రం దేవత ఆహ్వానము సర్వతోభద్ర మండల రచన నిర్వహించబడును. 26వ తేదీ బుధవారము సుప్రభాతం ప్రాతఃకాల అభిషేకము స్థాపిత దేవత పూజ, స్వామి వారి కళ్యాణం ,ఒడి బియ్యం సమర్పణ, స్వామి వారి ఊరేగింపు, రాత్రి 12 గంటలకు నిషి పూజ , బిల్వార్చన, మంగళహారతి మంత్రపుష్పం, ప్రసాద వితరణ, శివ జాగరణము 27వ తేదీ గురువారం స్థాపిత దేవత హవనము, అగ్ని ప్రతిష్ట , రుద్రాహవన ము, బలిహరణము, మహా పూర్ణాహుతి, అవభృత స్నానము మహాదాశీ ర్వచనము స్వామివారి ప్రసాదముగా అన్నప్రసాద వితరణ నిర్వహించ బడునని నిర్వాహకులు తెలిపారు.

# మాల మహానాడు నాయకుడిని ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి ఫిబ్రవరి 24(పీసీడబ్ల్యు న్యూస్):** ముఖ్యమంత్రి కరీంనగర్ పర్యటనకు వస్తున్న సందర్భముగా ఎలాంటి ఆందోళనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ను మన్నెంపల్లి గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు అరెస్టు చేసి ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ అరెస్టు గురించిమాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్న సంధర్భంగా మాలలను మున్దస్తు అరెస్టు చేయడం చాలా బాధా కరమ్ అని అన్నారుతెలంగాణలో కులగన జనాభా ప్రతి పదికన 2023 ఎస్సీ రిజర్వేషం 20% పెంచాలి. వర్గీకరణ చేయాలి అనుకుంటే మలలు మలల ఊప కులాల జనాభా ప్రతి పాధికన మాదిగ మాదిగల ఊప కులాల ప్రతి పాధికన చట్టపథం గా న్యాయబద్ధంగా పార్లమెంటు లో 341 జీ వో ప్రకారం అమలు చేయాలని కోరారు సాయంత్రం ముఖ్యమంత్రి వెళ్ళిపోయే వరకు వదిలిపెట్టడం లేదు అని ఆయన అన్నారు



# ఎండుతున్న పొలాలకు భరోసా కల్పించేది ఎవరు...??

**• రైతు భరోసా అంటే ఇదేనా.... • ఓట్ల కోసం కన్నీళ్ళ పర్యంతం.. • రైతు కన్నీళ్లు • కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తా... • చొప్పదండి మాజీ ఎమ్మెల్యే..సుంకె రవిశంకర్...**





**రామడుగు,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఒకవైపు పంటలు ఎండుతూ రైతు కన్నీరు పెడుతున్న వేల ప్రభుత్వ యంత్రాంగానికి పట్టిం లేనట్టుగా వ్యవహరించడంపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామడుగు మండలం కోరటపల్లి గ్రామ శివారులోని ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకొచ్చిన నాయకులు ఆనాడు ఓట్ల కోసం శోక సముద్రంలో మునిగి తేలి ఈసారి నేను గెలవకపోతే నా చావునే చూస్తారన్న మేడిపల్లి సత్యం ఇప్పుడు రైతు కన్నీరు పెడుతుంటే నీ ముసలి కన్నీరు ఎవరికి ఆనందం కలిగిస్తుందో ఒక్కసారి గమనించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని సుంకె రవిశంకర్ ఎద్దేవా చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎప్పటికీ చేయటం జరుగుతుందని సూచించారు. రైతు వేదన ఒక అరణ్య రోదనగా మారిందని ఈరోజు ఎండిన పంట పొలాలను చూస్తుంటే నా గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఏ గ్రామంలో అయినా రైతు పంటలను పరిశీలించిన దాఖలు ఉందా అంటూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు సూటిగా ప్రశ్న గుప్పించారు. మా ప్రభుత్వంలో ఒక్క ఎకరా కూడా పంట ఎండిపోకుండా పూర్తి స్థాయిలో నీటి సామర్థ్యాన్ని అందించామని ఈరోజు రామడుగు వాగును చూస్తే ఎడారిలా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఇదే సమయానికి ఇదే వాగులో పుష్కలమైన నీరు తో గలగల పారిందని ఇప్పుడు మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతుల పంటలు పూర్తిగా ఎండిపోయాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వదిలిపెట్టే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పంట నష్ట పోయిన ప్రతి రైతన్నకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టే దాకా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఏదేమైనప్పటికిని ఏ గ్రామానికి వెళ్లిన పంటలు పంటలు ఎండుతున్నాయి నీరందించండి మహాప్రభువు అంటూ రైతులు కన్నీరు పెడుతున్నారుఅంటూ రైతు ఉసురు తగిలి నాశనం అయిపోతారన్నారు.

# తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్‌ల సంయుక్త మైనింగ్‌కు
# నోడల్ ఏజెన్సీగా సింగరేణి





**• సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం • క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**గోదావరిఖని,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, మరియు ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టెమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం, క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్, మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయన, అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ మరియు ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ, మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మరియు మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని శ్రీమతి రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ , జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.

# టాప్ సన్ వెంకటేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య

**కొంకళ్ళ చెన్నయ్య తో పాటు 24వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ ఇంజమూరి గోపాల్**



**షాద్ నగర్,ఫిబ్రవరి24(పీసీడబ్ల్యూ న్యూస్):** కరడు కట్టిన కాంగ్రెస్ వాది, అందరి అభిమానాన్ని చూరగొన్న 24వ వార్డు సభ్యుడు కరదాసు (టాప్ సన్ )వెంకటేష్ ఉమా దంపతులకు 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా షాద్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మరియు కాంగ్రెస్ నాయకులు ఇంజమూరి గోపాల్, ఎద్మ రఘు మారెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకుడు రమేష్, బీఆర్ఎస్ నాయకుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి, 24వ వార్డు సభ్యుడు హరిబాబు కలిసి పూలదండలు శాలువాతో సన్మానించి సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య మాట్లాడుతూ టాప్ సన్ వెంకటేష్ తో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని, రాజకీయపరంగా తనకు ఎంతో సన్నిహితుడని, 30 సంవత్సరాల నుంచి సొంతం అన్నదమ్ములు లాగా మెలుగుతున్నామని, ఈ వివాహ వార్షికోత్సవం శుభ సందర్భంగా నిండు నూరేళ్లు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకొని, ఈ జంట సుఖ సంతోషాలతో గడపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, కరదాసు వెంకటేష్ కుటుంబం ఆర్థిక సంపత్తితో వెలుగుంది అందరి అభిమానం చూరగోనా లని ఆ దేవదేవుడు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి, ఆయన కృప కరుణ కటాక్ష వీక్షణాలు వారి కుటుంబం పై ఉండి ఏడేడు తరాలు ఆ కుటుంబం పేరు కరదాసు వంశంలో నిలవాలని ఆకాంక్షించారు.



## జాగృతి జిల్లా అధ్యక్షుడి వివాహ రిసెప్షన్‌లో ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు..

**భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ పుష్ప గ్రాండ్, నందు జరిగిన, భూపాలపల్లి పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మాడ కమల లక్ష్మా రెడ్డి గార్ల కుమాడు ,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు చి.మాడ హరీష్ రెడ్డి మరియు చి.ల.సౌ డా.ప్రత్యూషా రెడ్డి గార్ల వివాహం రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వాదించిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు, అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ %ు% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,రాష్ట్ర వికలాంగుల సంస్థ మాజీ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం శాయంపేట మండలం, పెద్దకోడేపాక వాస్తవ్యులు అమ్మ అశోక్ గారి పరకాల నూతన ఇంటికి వెళ్ళి అమ్మ అశోక్ దంపతులను ఆశీర్వధించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్**



**హనుమకొండ, ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27 తేదీన జరుగునున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు,,కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్,ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం, నల్గొండ,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే అందులో 2000 ఓట్ల మాత్రమే అగ్ర కులాలకు వారివి ఉన్నాయని,అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని, తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు. మిగతాఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు చెందినవి అని పేర్కొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రీన్ డే సెలబ్రేషన్స్

**కోరుట్ల,ఫిబ్రవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున కోరుట్ల పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రీన్ డే సెలబ్రేషన్స్ ఏర్పా టు చేయడం జరిగింది విద్యార్థులు అందరూ గ్రీన్ కలర్ లో డ్రెస్సులు వే సుకోవడం జరిగింది గ్రీన్ సంబంధించిన పచ్చదనం చార్ట్ లు ప్రతి ఒక్క వస్తువులను పిల్లలు తయా రు చేసి సెలబ్రేషన్స్ ఏర్పాటు చేశా రు ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడు తూ పచ్చదనం ప్రకృతికి అందం అని కొనియాడారు పర్యావ రణం పచ్చదనం గురించి గ్రీన్ డే సెలబ్రే షన్స్ వివరిం చారు విద్యార్థి విద్యా ర్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

